ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వ పాలన

సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధికి కృషి: ఇన్‌ఛార్జి మంత్రి ఎస్.సవిత

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా, ప్రజల కోసం పని చేస్తోందని.. ఆ దిశగా జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని.. రాష్ట్ర వెనుకబడిన తరగతులు, బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో.. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖామంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, ప్రభుత్వ విప్‌లు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిలు, కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ప్రొద్దుటూరు -4లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 5, ఫిబ్రవరి 2025 | 8 పేజీలు

నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులు

విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించాలి- రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలి
: వైఎస్ఆర్ జిల్లా ఇంచార్జి మంత్రి సవిత

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని, విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని జిల్లా ఇంచార్జి మంత్రి సవిత అన్నారు. మంగళవారం స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు నందు 37 వ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి మంత్రి సవిత ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించాలని, అలాగే ఆడపిల్లలు కూడా అన్ని రంగాలలో రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు క్రమశిక్షణ కు మారుపేరుగా ఉందని అన్నారు. క్రీడలవల్ల ప్రతిభాపాటవాలు, శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగు తుందన్నారు. క్రీడలలో గెలుపు, ఓటములు సహజం అని ఎప్పుడు పాజిటివ్ గా ఉండాల న్నారు. నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. భావితరాల భవిష్యత్ కోసం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పునాది రాళ్లు వేస్తున్నారని అన్నారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ 2047 విజన్ ఆలోచన తో రేపటి కొరకు ముందుకు వెళ్తున్నారన్నారు. తలిదండ్రులు మీ కోసం ఎంతో అహర్నిశలు కష్ట పడతారని వారి కష్టం మరచి గర్వించేలా కష్టపడి చదవాలని అన్నారు. అన్ని రంగాలలో ముందుండాలని, అలాగే బాలికలు కూడా బాలుర తో పాటు ముందుడాలని అన్నారు. ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు నందు 37 వ క్రీడా దినోత్సవ వేడుకలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. క్రీడలు మన జీవితంలో ముఖ్య పాత్ర వహిస్తాయన్నారు. ఆడపిల్లలు కూడా అన్ని రంగాలలో రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలుకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షిస్తున్నన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు, పొలిట్ బ్యూరో శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు విద్యార్థులు కడప నగరంలో ట్రాఫిక్, ట్రాన్స్పోర్ట్, స్వచ్ఛంద్రప్రదేశ్ తదితర ఎన్నో కార్యక్రమాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో శంశుద్దీన్, ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలు డైరెక్టర్ ఎం. వివేకానందరెడ్డి, ప్రిన్సిపల్ పి.హరి కృష్ణ, ఇంచార్జి సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

భూ వివాదాలు లేని..

గ్రామాలే లక్ష్యం

రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర -రాజంపేట: రాష్ట్ర ప్రభుత్వం భూ వివాదాలు లేని గ్రామాలే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సదస్సుల్లో అందిన భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవిన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాజంపేట ఎంపీడీవో కార్యాలయంలో మండలానికి సంబంధించి పి జి ఆర్ ఎస్ మరియు రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తుల పరిష్కారం అంశంలో సబ్ కలెక్టర్ నైదియాదేవితో కలిసి ఇంచార్జ్ డిప్యూటీ తాసిల్దార్, మండల సర్వేయర్, వీఆర్వోలతో కలెక్టర్ సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ సమస్యలను -2లో

సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించిన మంత్రి సవిత

విశాలాంధ్ర – పులివెందుల : తొండూరు మండలంలోని సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను మంగళవారం రాత్రి శిశు సంక్షేమ శాఖ మంత్రి సవిత సందర్శించారు. మంత్రి సందర్శించిన సమయంలో డిప్యూటీ వార్డెన్ సుజాత అందుబాటులో లేరని ఆమె ఎప్పుడు వస్తుందో తెలియదు అని మంత్రికి అక్కడున్నవారు సమాధానం ఇచ్చారు. ఏమని అడుగుతే డిప్యూటీ వార్డెన్ లీవ్ లో ఉందని చెప్పారు. ఎన్ని రోజులు సెలవు -5లో

మదనపల్లెలో అమానుష ఘటన

-రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికిగాలిలో కలసిన రైతు ప్రాణం
- పొలానికి దారి ఇమ్మంటే చంపేసి ఉరి తీశారు- చెట్టుకు ఉరితీసి ఆత్మహత్యగా చిత్రీకరణ
- అనుమానస్పద మృతి కేసు నమోదు చేసిన పోలీసులు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లెలో అమానుష ఘటన చోటు చేసుకుంది. పొలానికి దారి వదలాలని పురుగు పొలానికి చెందిన రైతుతో పడుతున్న గొడవలు నేపథ్యంలో ప్రత్యర్థులు పథకం ప్రకారం రైతును చంపి ఆపై పొలంలో ఉరితీసి ఆత్మహత్యగా చిత్రీకరించడం కలకలం రేపుతోంది. మదనపల్లె మండలంలో ఉరి వేసుకుని రైతు అనుమానస్పదం స్థితిలో చని పోయిన ఘటనపై మంగళవారం తాలూకా సిఐ కళా వెంకట రమణ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పొన్నేటి పాలెం పంచా యితీ, పిచ్చలవారిపల్లికి చెందిన రైతు వెంకటప్ప కుమారుడు నరసింహులు(60) కి ఊరికి సమీపంలో వ్యవసాయ పొలం ఉంది. వ్యవసాయంపై ఆధారపడి భార్య పిల్లల్ని పోషించుకుని జీవనం సాగిస్తున్న రైతుకు గత కొన్నేళ్లుగా దారి సమస్య ఇబ్బంది పెడుతోంది. అనేక మార్లు రెవెన్యూ అధికారులకు దారి సమస్య పరిష్కరించాలని వినతులు ఇచ్చిన అధికారులు స్పందించక పోవడమే కాకుండా ఏమాత్రం న్యాయం చేయలేదు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోలేదు. పోలీసులకు న్యాయం చేయాలని విన్నవించినప్పటికీ -4లో

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - రామాపురం : మండలంలోని బండపల్లి పంచాయతీ ప్రేమాలయంలోని వృద్ధాశ్రమంలో మంగళవారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యం లో అన్నదానం నిర్వహించారు. రాయచోటి టౌన్ కు చెందిన పి మనోహర్ మనస్వి దంపతుల కుమారుడు పి రెడ్డి దార్విక్ మూడో పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం చేపట్టారు. ఈ సందర్భంగా మనోహర్ దంపతులు మాట్లాడుతూ తమ కుమారుని పుట్టినరోజు వేడుకలు జీవితంలో చివరి అంకంలో ఉన్న వృద్ధులకు అన్నదానం చేయడం మనసుకు సంతృప్తి నీ ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రేరేపించిన రాయచోటి టౌన్ లైన్స్ క్లబ్ వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఎలాంటి వేడుకలు జరుపుకున్న ఇకపై ఇలాంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ మహమ్మద్ డిస్టిక్ చైర్మన్ వి హరీష్ చంద్ర దాతలు కుటుంబ సభ్యులు ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితునికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర- నందలూరు: మండలంలోని ఓబిలి గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే యువకుడికి క్యాన్సర్ వ్యాధి రావడంతో చికిత్సకు ఆర్థికంగా ఇబ్బంది పడుతుండటంతో అతని మిత్రులు లయన్స్ క్లబ్ నకు తెలియజేసి రోజువారి మందుల కొరకు కొంత ఆర్థిక సహాయం చేయమని తెలిపారు. ఈ విషయంపై క్లబ్ మెంబర్స్ తక్షణమే స్పందించి మంగళవారం ప్రవీణ్‌కు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా విభా ఎరుదైట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ జయభాస్కరరావు మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స ద్వారా నివారించుకోవచ్చని ఈ విషయంపై ప్రజలు అప్రమత్తతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ మన్నెం రామమోహన్, డాక్టర్ బచ్చు జయ భాస్కరరావు, బెటాలియన్ ఎస్సై మన్నెం రామమోహన్, లయన్ కుర్రా మణి యాదవ్, కొత్తపల్లి రాజాచారి, దాసరి నరసింహులు, మోడపోతుల రాము, గంధం గంగాధర్, గుండు సురేష్ లు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామికి భూపేష్‌రెడ్డి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలోని శ్రీ నారాపుర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీవారి సేవా సమితి ఆధ్వర్యంలో జమ్మలమడుగు శ్రీ నారాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రథ సప్తమి పర్వదిన సందర్భంగా టేకురథం నందు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఊరేగింపు కార్యక్రమంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి, టిడిపి నాయకులు,కార్యకర్తలతో కలిసి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి టేకు రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో దేవాలయం కమిటీ వారు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా శ్రీవారికి మాఘమాసంలో వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. ఈ క్రమంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో బుధవారం ధ్వజారోహణం, ఆదివారం గురుడసేవ, 12వ తేదీ బుధవారం రథోత్సవం, 15వ తేదీ చివరి రోజున శ్రీవారి కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. అదే రోజున అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ బ్రహ్మోత్సవాలను భక్తులు తిలకించి స్వామి వారి అనుగ్రహం పొందాలని కోరారు.

ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు క్రీడాపోటీలు నిర్వహించాలి

మంత్రి లోకేష్‌కు బిజెపి నేత భానుప్రకాష్ వినతి

విశాలాంధ్ర-పులివెందుల: రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న క్వాలిఫైడ్ ఉపాధ్యాయులకు కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు బోధనా నైపుణ్యాభివృద్ధి శిక్షణలను అందించి వారిని కూడా వృత్తిప రంగా, ఆర్థికంగా ఎదిగే అవకా శాలను కల్పించాలని, అలాగే విధి నిర్వహణ లో భాగంగా ఎంతో వత్తిడికి గురవుతున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులకందరికి శారీరకంగా మాన సికంగా ఉల్లాసాన్ని కల్పించేవిధంగా ఏడాదికోసారి అందరికీ సంయుక్తంగా క్రీడాపోటీలను ఒక క్రీడోత్సవ రూపంలో నిర్వహించేవిధంగా రూపకల్పన చేయవల సిందిగా బిజెపి రాష్ట్ర సాంస్కృతికశాఖ కన్వీనర్, విద్యాధరి విద్యాసంస్థల అధినేత భానుప్రకాష్ అభ్యర్థించారు. రాష్ట్ర ఐటి. విద్యాశాఖ మంత్రి నారాలోకేశ్ అమరావతిలోని ఆయన నివాసంలో రాష్ట్రంలో గుర్తింపు పొందిన ప్రయివేట్ విద్యాసంస్థల వివిధ సంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో భానుప్రకాష్ పాల్గొన్నారు. నారాలోకేశ్‌తో జరిగిన సమావేశంలో రాష్ట్రంలోని ప్రస్తుత విద్యా వ్యవస్థతీరు, అమలవుతున్న సంస్కరణలు, ప్రైవేట్ విద్యా సంస్థలకు సంబంధించిన చిన్న చిన్న సమస్యలకు సంబం ధించి తమ అభిప్రాయాలను, విన్నపాలను ఆయనకు తెలియజేశారు. ఈ రెండు విషయాలపై లోకేష్ సానుకూలంగా స్పందించారని భాను ప్రకాష్ తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు రెనీవల్ ను 8 సంవత్సరాల నుండి 10 సంవత్సరా లకు పెంచుతూ నారాలోకేశ్ గారు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ప్రత్యేకంగా ఆయనకు తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం నారాలోకేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న సంస్కరణలతో, ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థ దేశంలోనే ఆదర్శ విద్యావ్యవస్థగా రూపొందబోతోందని కొనియాడారు. సమావేశానికి హాజరు కావడానికి నారాలోకేశ్‌తో మాట్లాడడానికి అవకాశం కల్పించి తనకు వెన్నుతట్టి అండగా నిలిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

దోమల నియంత్రణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర- తొండూరు: దోమల నియంత్రణ మనందరి బాధ్యతని డాక్టర్ ముంతాజ్ అన్నారు. మండల పరిధిలోని సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం ఆశా డే మీటింగ్ సందర్భంగా రక్తహీనత ప్రాముఖ్యం గురించి తెలిపి గర్భవతులలో, బాలింతలు, చిన్నపిల్లలు మరియు కిషోర బాలికలలో వచ్చు రక్తహీనత ను గురించి వివరించి, ప్రపంచ క్యాన్సర్ దే సందర్భంగా క్యాన్సర్ పై అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించినారు. సబ్ - యూనిట్ అధికారి సిద్దయ్య. మాట్లాడుతూ ప్రజలు దోమకాటు కు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు వస్తాయి అని లార్వా నిర్మూలన కొరకు ప్రతి శుక్రవారం డ్రైడే ని పాటించాలని సిద్దయ్య అన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి: సుబ్రమణ్యం మాట్లాడుతూ పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను ,వాడని బావులను పూడ్చి నీరు నిల్వకుండా చూడటం. చెత్త చెదారం మురుగు కాల్వల్లో చేరకుండా ఏర్పాటు చేయడం. మురుగు కాల్వలు పూడిక తీసి నీరు పారేలా చూడాలి అని పనికి రాని ప్లాస్టిక్ సామానులు గాజు సీసాలను ఇంటికి దురంగా వేయాలని సుబ్రమణ్యం అన్నారు. ఈ కార్యక్రమములో పి.హెచ్.ఎన్. సుభద్రమ్మ అరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా రథసప్తమి వేడుకలు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్టలో మంగళవారం రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. కోదండ రాముని శోభాయమానంగా ముస్తాబు చేసి ఊరేగింపు నిర్వహించారురథసప్తమి పురస్కరించుకొని గ్రామోత్సవం కన్నుల పండుగ జరిగింది .ఆలయ ప్రధాన అర్చకులు వీణ రాఘు వాచారులు ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవం సందర్భంగా భక్తులు స్వామివారికి కాయ కర్పూరం సమర్పించారు టీటీ డిఅధికారులు గ్రామోత్సవాన్ని పర్యవేక్షించారు.

నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : మైదుకూరు నియోజకవర్గం అభివృద్ధి ప్రణాళికలను రాష్ట్ర ఐటీ శాఖ మరియు విద్యాశాఖ మంత్రి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తనయుడు నారా లోకేష్ దృష్టికి మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ నియోజకవర్గ సమస్యలను తీసుకెళ్లారు. జిల్లాలోనే అత్యంత వెనుకబడిన నియోజక వర్గంగా మైదుకూరు ఉందని, ప్రతి మండలం అభివృద్ధి చెందే విధంగా చూడాలని కోరారు. నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉన్నారని అధికంగా వెనుకబడిన మండలాలను అభివృద్ధి చేసే విధం గా చూడాలని ప్రజలు తనపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని జరగబోయే సార్వత్రిక 2029 మళ్లీ తెలుగు దేశం పార్టీ నియోజకవర్గంలో అధికారంలోకి రావాలని అటు కార్యకర్తలు నాయకులు ప్రజలు పార్టీపై నమ్మకం ఉందని దయచేసి నా నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు.

ఆశ్రమ వాసులకు అన్నదానం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం లింగాల పంచాయతీ పరిధిలోని దీనబంధు ట్రస్ట్(మానసిక వికలాంగుల ఆశ్రమం)లో మంగళవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పులివెందుల వాసవి క్లబ్ సభ్యులు మిట్టా రామ్మోహన్ రావు మిట్టా లక్ష్మీదేవి దంపతుల కుమార్తె పూజిత వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి, రామ్మోహన్ రావు లు మాట్లాడుతూ తమ కుమార్తె వర్ధంతి రోజున దీనబంధు ఆశ్రమం లో సామాజిక కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ దిండుకుర్తి నాగభూషణం, ప్రెసిడెంట్ రొట్టెల వినోద్ కుమార్, కార్యదర్శి మిట్ట మహేశ్వర గుప్తా, కోశాధికారి హరికిషన్, లోకేష్, లక్ష్మీ, శిరీష, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రియంబర్స్‌మెంట్‌పై మాట్లాడే అర్హత వైసీపీకి లేదు

టీడీపీ నేత హుసేన్‌ఖాన్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు సంబంధించి ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను పెండింగ్‌లో ఉంచిన ఘనత వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని నవ్విపోదురు గాక నాకేటి సిగ్గన్న తరహాలో వైసీపీ ఫీజు పోరుకు పిలుపునివ్వడం నవ్వు తెప్పిస్తోందని కమలాపురం టీడీపీ నేత హుసేన్‌ఖాన్ ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ఫీజు పోరు కాకుండా ఉనికిపోరు అని నామకరణం చేసి ఉంటే బాగుండేదని ఆయన దుయ్యబట్టారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన వైఎస్ జగన్ దొంగే దొంగ అని అరిచిన చందంలా వైసీపీ విధానం ఉందని మండిపడ్డారు. విద్యార్థుల కు సంబంధించి కళాశాలల్లో బకాయిలు పెండింగ్‌లో ఉంచిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో విద్యార్థులు కళాశాలల యాజమాన్యాల నుంచి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ప్రజలు మరువలేదన్నారు. ఇప్పటికైనా వైసీపీ వాస్తవాలను గుర్తిస్తే ప్రజలు హర్షిస్తారని ఆయన సూచించారు.

సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి

విశాలాంధ్ర-రామాపురం : ద్విచక్ర వాహనదారులు సురక్షితంగా ప్రయాణించాలంటే హెల్మెట్ తప్పనిసరి గా ధరించి వాహనాన్ని నడపాలని ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్ వద్ద వాహనాలల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనం నడిపిన వారికి జరిమానా విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టు వీలర్ నడిపేటప్పుడు తప్పనిసరి హెల్మెట్ ధరించాలన్నారు. ఫోర్ వీలర్ వెహికల్స్ భారీ వాహనాలు డ్రైవర్లు సీట్ బెల్ట్ తప్పనిసరి ధరించాలి అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు అనుకోని సంఘటన జరిగితే ప్రాణాపాయం నుండి మిమ్మల్ని రక్షించేది హెల్మెంటు ఇటు బెల్ట్ అన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు రోజు వేతనం రూ.700కు పెంచాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : ఉపాధి హామీ పనులు వెంటనే కల్పించి వలసలు ఆపాలని ఉపాధి హామీలు 200 రోజులు పని దినాలు కల్పించి రోజు వేతనం రూ.700 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు.మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఉన్న గ్రామాల్లోని పనులు కల్పించాలని ఎన్నో ఏళ్లుగా పోరాడి ఉపాధి హామీ సాధించి కూలీలకు అందుబాటులో వచ్చేలా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గత 20 సంవత్సరాలుగా స్వతంత్రంగా పోరాటం చేసిందని అన్నారు.కుటుంబం జాబ్ కార్డుతో నిమిత్తం లేకుండా ప్రతి వయోజనకుడికి విడిగా జాబ్ కార్డు ఇవ్వాలి అని తెలిపారు.. జమ్మలమడుగు నియోజకవర్గం ప్రాంతం లో కొందరు బడా నేతలు సొంత పనులు చేయించుకొని అధికారు లును గుప్పిట్లో పెట్టుకొని ఆ పనులను ఉపాధి హామీ లో చేర్చి ప్రభుత్వానికి నష్టం చేసే విధంగా ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఇది చాలా దుర్మార్గమైన విషయమని ఉపాధి హామీ జిల్లా అధికారులు క్రింది స్థాయి అధికారుల పనులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఉన్నత స్థాయి అధికారులను కోరారు.ఈ సమా వేశంలో సిపిఐ కార్యదర్శి ప్రసాదు, వ్యవసాయ కార్మిక సం ఘం నాయకులు నవీన్, శ్రీను, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ విగ్రహా ఏర్పాటుకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు దాసరి వెంకట శశికాంత్ రెడ్డి తనవంతు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు . ఈ సందర్భంగా దాసరి వెంకట శశికాంత్ రెడ్డికి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజేశా రు. ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఉయ్యాలవాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముం దుకు రావాలని కోరారు. ఇంతవరకు పులివెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్లలో ఉన్నామన్నా రు. త్వరలోనే ఘనంగా ఉయ్యాలవాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రెడ్డికమ్యూనిటీ నాయకులు హేలు గంగాధర్ రెడ్డి, కోరా విశ్వనాథ్ రెడ్డి,అంకిరెడ్డి సురేష్‌రెడ్డి, ఎద్దుల మారుతి, మోహన్ రెడ్డి, పాల్గొన్నారు.

8న జెడ్పీ సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 8న (శనివారం) నిర్వహించడం జరుగుతుందని జడ్పి సీఈవో ఓబులమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7న జరగవలసిన జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశాన్ని పార్లమెంట్ సమావేశా లు జరుగుతున్న కారణంగా ఈ నెల 8వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంలో టిడిపి, వైసీపీ దొందు దొందే: తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: రాష్ట్రంలో ప్రజా స్వామ్యా న్నీ ఖూనీ చేయడం లో వైకాపా, టిడిపి కూటమి దొందూ దొందేనని, మునిసిపల్ , కార్పొరేషన్ ఎన్నికలే ఇందుకు నిదర్శనమని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు మున్సిపాలిటీలకు,కార్పొరేషన్లకు నిధులు, విధులు, అధికారాలు బదిలీ చేయకుండా నిర్వీర్యం చేశాయని,అవి ఉత్సవ విగ్రహాలు గా, గారకాయలుగా.6 వ వ్రేలిగా తయారయ్యాయన్నారు. అటువంటి వాటిలో పదవులను కైవసం చేసుకునేందుకు 2021 లో వైకాపా పార్టీ అప్రజాస్వామికంగా,అనైతికంగా, అధికార దుర్వినియోగానికి పాల్పడి 95 శాతం పైగా కైవసం చేసుకుందన్నారు. ఆనాడు కాంగ్రెస్ ,వామ పక్ష పార్టీలతో పాటు టిడిపి కూటమి పార్టీలు,ప్రజా సంఘాలు,ప్రజాస్వామ్య ప్రియులందరూ వైకాపా చర్యలను ఖండించారు. నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష అన్నట్లు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికార దుర్వియోగం చేసి మున్సిపాలిటీలను, కార్పొరేషన్ల ను కైవసం చేసు కోవాలని ప్రయత్నించడం శోచనీయమన్నారు. నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ లో 54 మంది కార్పొరేటర్ల కు గాను ఒక్క కార్పొరేటర్ కూడా టిడిపి కి లేనప్పటికి డిప్యూటీ మేయర్ పదవిని నిన్న టిడిపి కైవసం చేసుకుందన్నారు. తిరుపతి కార్పొరేషన్ లో 49 కార్పొరేటర్ల కు గాను టిడిపి కి వుండేది ఒక్క కార్పొరేటర్ మాత్రమే.అక్కడ కూడా పోటీ పెట్టి కైవసం చేసుకోవాలని టిడిపి కూటమి ప్రయత్నం చేయడం గర్హనీయమన్నారు. ఇలాంటి గెలుపు బలం కాదు,వాపు మాత్రమే అని వైకాపా విషయంలో తేలిపోయింది.స్థానిక ఎన్నికల్లో అధికార దుర్వి నియోగంతో 95 శాతం పైగా గెలిచినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల లో ఘోరంగా ఓడిపోవడం జరిగిందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి కూటమి కి కూడా అదే గతి పడుతుందని, అప్రజాస్వామిక పార్టీలైన వైకాపా, టిడిపి కూటమి పార్టీలను రాష్ట్ర పొలిమేరల నుండి తరిమి కొడితే తప్ప రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మనుగడ సాగించ లేదని ఆయన వెల్లడించారు.

వైసిపి అసత్య ఆరోపణలపై బహిరంగ సవాల్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : గత రెండు రోజులుగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వంపై ప్రత్యక్షంగా పరోక్షంగా రోత రాతలు వ్రాయిస్తున్న వైసిపి నాయకులు జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర సవాల్ విసిరారు. మైసూరువారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జనసేనపార్టీ ప్రధాన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైసూరువారిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 2085 సర్వే నెంబర్ లో భూమి కబ్జా చేశారని,అమ్మేశారని అసత్య ప్రచారాలు తప్పుడు ఆరోపణలు రోత రాతలు మాట్లాడడం వ్రాయించడం మానుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన 7 మాసా లలో ఒక సెంటు భూమి కబ్జా చేసినట్లు నిరూపిస్తే టోల్ గేట్ సెంటర్ లో తలవంచి రాజకీయాలను శాశ్వతంగా వదిలేస్తానని,ఒక వేళ మీరు నిరూపిం చలేకపోతే ఎవరు బహిరంగ క్షమాపణ చెప్పి రాజకీయ సన్యాసం తీసుకుంటారో తెలపాలని సవాల్ విసిరారు.వట్టి మాటలతో కల్లబొల్లి కబుర్లతో వైసిపి ముస్లింలను మోసం చేసిందని తీవ్రంగా విమర్శించారు. జనసేనపార్టీ ముస్లిం పెద్దలతో కూటమి నాయకులు కడప కుడా డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తెలుగు దేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి సమక్షంలో జరిగిన ఒప్పం దం మేరకు కట్టుబడి ఉన్నామన్నారు. జనసేనపార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పై ముస్లింలకు అపారమైన ప్రేమాభిమానాలు ఉన్నాయన్నారు.అసత్య ఆరోపణ లపై నిగ్గు తేల్చాలని తహశీల్దార్ ఎస్ మహబూబ్ చాంద్ కు వినతిపత్రం సమర్పించారు.మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులును ప్రజలు ఓడించినా ఇంకా ఎమ్మెల్యే అనే భ్రమలో ఉన్నారన్నారు.ఆ భ్రమ నుండి బయటకు వచ్చి కూటమి చేపడుతున్న అభివృద్ధికి సహకరించాలని కోరారు.వైసిపి మొదటి కబ్జా దారుడు,అటవీ కబ్జా దారుడు, మైనింగ్,ఇసుక దోపిడీ దారుడు పెద్దిరెడ్డి కుటుంబానికి భజన మాని కోడూరు నియోజకవర్గ అభివృద్ధికి కలసి రావాలని కోరారు.ఈ సమావేశంలో సర్పంచ్ కారుమంచి సంయుక్త, రాయలసీమ జోన్ కన్వీనర్ జోగినేని మణి,కో కన్వీనర్ పగడాల వెంకటేష్, పగడాల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భూవివాదాలు లేని గ్రామాలే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి) పరిష్కరించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తెలిపారు. రాజంపేట మండలానికి సంబంధించి పి జి ఆర్ ఎస్ ద్వారా 26 భూ వివాదాలు అర్జీలు అందాయని, అలాగే రెవెన్యూ సదస్సులలో 271 దరఖాస్తులు అందాయన్నారు. వీటిని నిర్ణీత కాల పరిమితిలోగా క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి నాణ్యతతో వేగంగా పరిష్కరించాలని సూచించారు. పి జి ఆర్ ఎస్ లేదా రెవిన్యూ సదస్సులలో... గ్రామంలో అన్నదమ్ముల సమస్యలు, మ్యుటేషన్స్, సరిహద్దు సమస్యలు ఎక్కువగా వస్తూ ఉంటాయని సమన్వయంతో అందరూ కలసి వాటిని పరిష్కరించడంతో మరింత సులభతరం అవుతుందని అన్నారు. మ్యుటేషన్స్ లో సదరు కుటుంబ సభ్యులు భాగ పరిష్కారం చేసుకొని వస్తే త్వరగా మ్యుటేషన్ చేయడం జరుగుతుందని దరఖాస్తుదారులకు వివరించాలన్నారు. ఒకవేళ వారు స్పందించకుంటే చట్ట ప్రకారం నోటీసులు జారీ చేసి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిష్కారంపై స్వయంగా పర్యవేక్షణ చేయాలని సబ్ కలెక్టర్కు సూచించారు.రెవిన్యూ సర్వీసులు ఒక క్లిష్టమైన ప్రక్రియ. ప్రజలతో మంచిగా గౌరవంగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాల్సి ఉంటుంది.ప్రభుత్వ నిబంధనలు మార్గదర్శకాల మేరకు విధి నిర్వహణలో నిక్కచ్చిగా పనిచేసినప్పుడు ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. నిక్కచ్చిగా పనిచేసినప్పుడు ఒత్తిడిలు రావడం సహజమని... అంతమాత్రాన అధైర్య పడకుండా నిబంధనల మేరకు పనిచేయాలని సూచించారు. మీరందరూ ఒక కుటుంబంలా కలిసి పని చేసినప్పుడు సమస్యను అధిగమించే అవకాశం ఏర్పడుతుంది. ఎవరి పైన అయినా ఒత్తిడి ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.అంతకు ముందుగా రాజంపేట మండలం బ్రాహ్మణపల్లి లో సర్వేనెంబర్ 101/3 లో అందిన మ్యుటేషన్ పరిష్కారం అంశాన్ని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు.ఈ సమావేశంలో ఇంచార్జ్ డిప్యూటీ తాసిల్దార్ పీర్ మున్ని, ఎంపీడీవో వరప్రసాదరావు, సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా అక్షరాభ్యాసోత్సవం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో స్టేట్ బ్యాంక్ సమీపంలో ఉన్న సమిష్టి విద్యాలయ యాజమాన్యం ఆధ్వర్యంలో మంగళవారం వసంత సప్తమిని పురస్కరించుకుని చదువుల తల్లి సరస్వతి దేవి చిత్ర పటం వద్ద వేదపండితులు గుంటూరు నాగరాజశర్మ చే విశేష పూజలు నిర్వహించారు. చిన్నారులచే అక్షరాభ్యాసాలు చేశారు.తల్లిదండ్రులు వాళ్ల పిల్లల్ని ఒడిలో కూర్చోబెట్టుకుని వేదమంత్రోచ్ఛారణల మధ్య అక్షరాలు దిద్దించారు.స్కూల్ లో సందడి వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా కరస్పాండెంట్ కరీముల్లా ఖాన్, ప్రధానోపాధ్యాయులు నిషాల్ అహమ్మద్ మాట్లాడుతూ విద్యార్థిని విధ్యార్థులకు సులభమైన పద్ధతిలో నాణ్యమైన విద్య అందించడమే సమిష్టి విద్యాలయ లక్ష్యం అన్నారు.

మళ్లీ జగన్‌ను సీఎంను చేద్దాం

విశాలాంధ్ర-వేంపల్లి: వైయస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందామని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గండి రోడ్డులోని వైయస్సార్సీపీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీలో ఉన్న 47 మంది క్రియాశీలక సభ్యులతో మండల నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పదవులు అలంకరించిన వారందరూ పార్టీ కోసం సమిష్టిగా కృషి చేయాలన్నారు. పదవులు అనేటివి చిన్నవి పెద్దవి అని తేడా లేకుండా కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షులు మునీర్ భాషా, రవిశంకర్ గౌడ్ తదితర మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వ్యక్తిపై ఆటోడ్రైవర్ హత్యాయత్నం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఖాజా రసూల్‌ని ఆటో డ్రైవర్ అన్న సోమవారం జరిగింది గాయపడిన కాజా రసూల్ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మా బొమ్మ కనిపించకపోవడంతో ఆమె కోసం వెతుకు తున్న నేను వాటర్ ప్లాంట్ లో పనిచేస్తున్న ఇంటికి వెళ్లే క్రమంలో ఆటోలో 50 రూపాయల డిమాండ్ చేశాడు అన్న ఇప్పుడు అంత డబ్బులు లేదన్న మార్నింగ్ ఇస్తా అని చెప్పిన తర్వాత అతను నన్ను బూతులు తిట్టడం జరిగింది. తరువాత ఆటలో ఉన్న చాకు తో నన్ను పడదం , స్థానికులు గమ నించి ప్రభుత్వ ఆసుపత్రికి నన్ను తీసుకెళ్లి హాస్పిటల్ జాయిన్ చేశారు అని బాధితుడు తెలిపాడుబద్వేల్ సిఐ రాజగోపాల్ ఆధ్వర్యం లో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

కరుణించవమ్మా తోపు గంగమ్మ

విశాలాంధ్ర–రాయచోటి: రాయచోటి పట్టణంలోని మాండవ్య నదీ తీరాన వెలసిన శ్రీ విజయ చాముండేశ్వరి దేవి (తోపు గంగమ్మ) ఆలయంలో రథసప్తమి సందర్భంగా మహావిద్య కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు రకరకాల పిండివంటలతో చేసిన భోజనాన్ని అమ్మవారి ఎదురుగా రాసులు పోసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. బ్రిటిష్ వారి కాలం నుండే ఇక్కడ అమ్మవారు వేలశారని ఒక దశాబ్ద కాలం మునుపు బ్రహ్మచారి అయిన మల్లికార్జున స్వామి కలలో అమ్మవారు ప్రత్యక్షమై తనకు గుడి నిర్మించాలని ఆదేశించారని వెంటనే ఆయన గుడి నిర్మించడంతో పాటు నాటినుండి నేటి వరకు అదే గుడిలో పూజారిగా అమ్మవారి సేవలోనే జీవితం సాగించడం విశేషం. ప్రతి సంవత్సరం రథసప్తమి నాడు తన ప్రియ భక్తుడైన మల్లికార్జున స్వామికి అమ్మవారు పూనడంతో పూజారి పూర్తి అమ్మవారి వేషధారణలో భక్తులకు రాసిగా పోసిన మహా నైవేద్యాన్ని భక్తులకు పంచి పెడతారు. చుట్టుపక్కల గ్రామాల నుండి వందలాది సంఖ్యలో పాల్గొంటారు. వారికి వైస్ చైర్మన్ రాపూరి రవికుమార్, ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించటంతో పాటు భోజన సౌకర్యాన్ని కల్పించారు.

ఆంజనేయ స్వామి 18 వ వార్షికోత్సవం

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు మండలం తిప్పిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీ లోని కొత్తపల్లి ముస నాయినపల్లి గ్రామ పరిధిలో అభయ ఆంజ నేయ స్వామి 18 వ వార్షికోత్సవం అంగరంగ వైభావంగా జరిగింది. కోలాటం, చెక్క భజనలు, హరి భజనలు, ఆర్కెస్ట్రా ప్రోగ్రామ్స్ వచ్చిన ప్రజలను సంతోషమును నింపాయి భక్తులకు అన్నదానం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి ని ఘనంగా సన్మానం చేసిన గ్రామ ప్రజలు ఈ సమావేశంలో శశిధర్ కుమారుడు సాయి స్వామి, వై పెద్దయ్య, గోపాల్ , గురు శేఖర్, మల్లి, ఏ సుబ్బారావు, వెంకటేష్, మురళి, బండి నాగేంద్ర ప్రసాద్ లింగన్న, గౌస్ లాజమ్ ఇర్షాద్ శేష నరసింహ రెడ్డి, సుధాకర్ రెడ్డి నరసింహ నాయక్ కృష్ణ నాయక్ ,తిప్పిరెడ్డిపల్లి సర్పంచ్ బండి నాగేంద్ర పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి అన్నప్రసాదం

విశాలాంధ్ర–కడప కార్పొరేషన్ : కడప నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దేవుని కడప నందు అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేస్తారు. అదేవిధంగా గురువారం దేవుని కడపలోని పద్మావతి కళ్యాణ మండపం నందు అన్న ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ కమిషనర్ రాకేష్ చంద్రం హాజరై మాట్లాడుతూ. దేవుని కడపలోని తిరుణాల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని భక్తులకు అందించడం సంతోషదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా నగరపాలక సిబ్బంది మాట్లాడుతూ రాబోయే రోజుల్లో వెంకటేశ్వరుని సన్నిధిలో ఇటువంటి అన్న ప్రసాద కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో.ఎస్ ఈ చెన్నకేశవరెడ్డి, శ్రీనివాసులు ఈ ఈ (కు డా) సూపరిటెంట్ అన్నదానం శ్రీనివాసులు, ఆర్ ఓ కన్నయ్య మేయర్ పిసి విశ్వనాథ్ రెడ్డి, శివకుమార్. వీరయ్య, రమేష్, సందీప్, కనకరాజు, రిటైర్డ్ ఫిట్టర్ సుబ్బారెడ్డి, శివ, నాగయ్య, పాల్గొన్నారు.

క్యాన్సర్‌ని సకాలంలో గుర్తించండి

విశాలాంధ్ర–పోరుమామిళ్ల రూరల్ : మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని ర్యాలీలు సమా వేశాలు జరపడ మైనది, ఈ సమావేశంలో డాక్టర్.మేరీ ఎల్సా సీహెచ్ఓ నిర్మల , ఆరోగ్య అధికారులు సాదు వెంకటేశ్వర్లు, రఘు రామ్, సరస్వతి పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి భారతదేశంలో ఎక్కువగా వ్యాప్తి చెందడం వలన భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వివిధ రకాల క్యాన్సర్ కు సంబంధించిన సర్వే, నిర్వహించడం జరుగుతుంది, కావున ప్రతి ఏ ఎన్. యం ఆశా కార్యకర్తలు ప్రజల్లో క్యాన్సర్ యొక్క లక్షణాలు క్యాన్సర్ ఏ విధంగా వ్యాప్తి చెందుతుంది ప్రజలకు సమావేశాల ద్వారా అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొనడమైనది, కొన్ని రకాల క్యాన్సర్, ఆహార అలవాటు, ఆహార నియమాలు సరిగా పాటించకపోవడం, జీవన శైలి సరిగా లేకపోవడం వల్ల, ముఖ్యంగా నోటికి, కాలేయం క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ ఆహారాన్ని నియమాలు సరిగా పాటించక పోవడం వలన, అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత సరిగా పాటించకపోవడం వలన సర్వేకల్ క్యాన్సర్ బెస్ట్ క్యాన్సర్ వస్తుందని పేర్కొనడమైనది, క్యాన్సర్ సంబంధించినటువంటి లక్షణాలు ఎవరైనా ఉంటే వెంటనే నిపుణులు డాక్టర్ దగ్గర చూపించి సరైన పరీక్షలు చేపించి సరైన సమయంలో సరైన వైద్యం చేసినట్లయితే, క్యాన్సర్ నివారణ చేయవచ్చునని ప్రజల్లోకి తీసుకొని పోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది, ఈ కార్యక్రమంలో గ్రామము పరిసరాలు ప్రాంతంలో ర్యాలీలు సమావేశంలో నిర్వహించి క్యాన్సర్ పై అవగాహన కల్పించడం అయినది, ఈ కార్యక్రమం కు ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రాచాయిపేటలో పొలంపిలుస్తోంది

విశాలాంధ్ర – బద్వేలు : బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం మండలం రాచాయపేట రైతు సేవా కేంద్రంలోని చెన్నవరం గ్రామము లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సభ ఏర్పాటు చేసి రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు గ్రామములో సాగు చేస్తున్న వేరుశనగ , వరి, కూరగాయలు, పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్య రక్షణ చర్యలు వివరించారు. జీవ నియంత్రణ తెగుళ్ళ మందుల వినియో గం, జీవన ఎరువులు, విత్తనాలు కొనుగోలులో జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. ఆవు పేడ,మూత్రం, బెల్లం, పప్పు దినుసుల పిండి, పుట్ట మన్ను కలిపి 200 కిలోల ద్రవ జీవామృతము తయారు చేశారు. వరి పొలం ను రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది.రైతులను అప్రమత్తం చేయడం జరిగింది. నివారణ చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. డ్రోన్ టెక్నాలజీ వంటి అధునాతన పద్ధతులు పై కూడా గ్రామ సభ లో చర్చించడం జరిగింది. అలాగే పక్షి స్థావరాలు, జిగురు పూసిన పసుపు పల్లాలు అమర్చడం జరిగింది. వేరుశనగ పంటలో తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందాలంటే ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంబించడం ఏకైక మార్గం. కావున రైతు సోదరులు అధికారుల సలహాలతో ఉత్తమ యాజమాన్య పద్ధతులు అవలంబించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందిసుధ, జ్యోతి, సుమతి, సునంద, రైతు సేవా కేంద్రం వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య, విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి మాధురి రైతులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వ పాలన

(మొదటి పేజీ తరువాయి) ఎమ్మెల్యే వరద రాజుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మాట్లాడుతూ గత చరిత్ర చూస్తే 2014–19 లో రాష్ట్రంలో ఎక్కువ శాతం రోడ్లు వేసిన ఘనత తెదేపా ప్రభుత్వానికి దక్కుతుందని, గత ప్రభుత్వ పాలనలో రోడ్లను పట్టించుకోలేదని చెప్పారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నారు. అందుకు అనుగుణంగా.. అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. పారదర్శకత, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా నడుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. గత ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై ప్రక్షాళన చేస్తున్నారన్నారు. ప్రజలకు ఒక జవాబుదారీతనంతో సుపరిపాలన అందిస్తూ స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్య సాధనకు కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు సంక్షేమ పథకాలను సంతృప్త స్థాయిలో ప్రజలకు అందిస్తూనే.. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుతూ.. నష్టాలను పూడ్చుతూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం జరుగుతోందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజల కోసం ప్రభుత్వం పని చేస్తోంది.. జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం, ప్రజలకు పారదర్శక పాలనను అందించడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోంది. భవిష్యత్తులో కూడా ముఖ్యమంత్రి ఆలోచనా విధానాన్ని అందుకుని స్వర్ణాంధ్ర 2047 విజన్ సాకారం దిశగా వైఎస్ఆర్ కడప జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేద్దామన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శాఖల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతిని ఇంచార్జి కలెక్టర్ పవర్ పాయింట్ ద్వారా ఇంఛార్జి మంత్రికి వివరించారు. జిల్లా అభివృద్ధిలో భాగంగా... నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో మొదటి దశ ప్రతిపాదనలతో చేపట్టిన అన్ని రకాల అభివృద్ధి పనులను 100% పూర్తి చేయగలిగాం అని తెలిపారు. ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా చేపడుతున్న పనులు జిల్లాలో ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సాగుతున్నాయన్నారు. రానున్న వేసవిలో చేపట్టే ఉపాధి హామీ పనులను.. అత్యంత ప్రాధాన్యమయిన పనులను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించాన్నారు.

మార్చి నెల లోపు.. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో కూడా వివిధ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక మేళాను క్షేత్ర స్థాయిలో ఏర్పాటు చేసి... మహిళా సంఘాలకు, యువతకు స్వయం ఉపాధి కోసం రుణాల మంజూరు, సంబంధిత యూనిట్ల ఆస్తులను కూడా పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహిం చేందుకు.. ప్రణాళికలు చేపట్టడం జరుగుతోందన్నారు. అనంతరం ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డిలు జిల్లా సమస్యలను ఇన్చార్జి మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. వీటన్నింటిని సకాలంలోపరిష్కరించేలా అధికారులను ఆదేశిస్తామని ఆమె వెల్లడించారు. ఈ సమావేశంలో జేసీ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఆర్టీహెచ్ఐ కోఆర్డినేటర్‌గా డా.రెడ్డయ్య

విశాలాంధ్ర–కడప వైవీయూ : వైవీయూ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. రెడ్డయ్య ను ఎస్ఎఆర్టీహెచ్ఐ (స్టూడెంట్స్ అంబాసిడర్ ఫర్ అకాడమిక్ రి ఫార్మ్స్ ఇన్ ట్రాన్స్ఫార్మింగ్ హైయర్ ఎడ్యుకేషన్) కోఆర్డినేటర్‌గా నియమించారు. విశ్వ విద్యాలయంలోని వీసీ చాంబర్లో డాక్టర్ రెడ్డయ్యకు ఉపకులపతి ఆచార్య కె.కృష్ణా రెడ్డి రెడ్డి, కులసచివులు ఆచార్య పి పద్మ, ప్రధానాచార్యులు ఎస్.రఘునాథరెడ్డితో కలసి నియామకపు పత్రాన్ని అందజేశారు.ఎస్ఎఆర్టీహెచ్ఐ సహాయకులుగా వైవియు బి.సీ.డి.ఇ కోఆర్డినేటర్ వి.సి. సంపత్ కుమార్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ విద్యావిధానం–2020 పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు విస్తృత ప్రచారంలోకి ప్రచారంలోకి తీసుకెళ్లేలా చూడాలని అధికారులు కోరారు.

జానపద కళలను ప్రోత్సహించాలి..

విశాలాంధ్ర – బ్రహ్మంగారిమఠం : రాయలసీమలోని ప్రాంతీయ సాంప్రదాయ జానపద కళలను, కళాకారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహించాలని, ఆధ్యాత్మికవేత్త, తెలుగుభాష ఆచార్యులు సింగిల్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ప్రాచీన జానపద కళలకు ప్రాధాన్యత వహిస్తూ ప్రతి పాఠశాలలో చిత్రలేఖనము, వ్యాసరచనలు, సాహిత్య సాంస్కృతిక, నైపుణ్యతను సాధించే విధంగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జానపద సామ్రాట్, రాష్ట్ర అవార్డు గ్రహీత సగిలి భజన పుల్లయ్య, కోలాట గురువు ముండ్లపాటి ప్రసాద్ రావు, పాల్గొన్నారు.

.. అమానుష ఘటన

(మొదటి పేజీ తరువాయి) రైతుకు దారి సమస్య తీరలేదు. దీంతో రైతు నరసింహులు పొరుగు పొలానికి చెందిన రైతుతో తరచూ గొడవలు పడుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి పొలం దగ్గర ఒంటరి గా ఉన్న రైతు నరసింహులు ప్రత్యర్థికి చెందిన పొలంలోని అల్ల నేరేడు చెట్టుకు ఉరికి వేలాడుతూ కనిపించడాన్ని మంగళవారం ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సీఐ కళా వెంకటరమణ సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై మృతుని కుటుంబీకుల ఫిర్యాదుతో అనుమానస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. రైతు నరసింహులది ఆత్మహత్య లేక హత్య అన్నది డాక్టర్లు ఇచ్చే పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తెలుస్తుందని సీఐ తెలిపారు.

బీసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : బీసీలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రంగాలలో ముందుండాలని అభివృద్ధి పథంలో నడవాలని. విద్యరంగాలలోనూ, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో ముందుండాలని ఉద్దేశంతో కడప జిల్లా బిసి జిల్లా అధ్యక్షులుగా ఆవుల దుర్గాప్రసాద్ఉపాధ్యక్షులుగా నాదెళ్ల దస్తగిరి. నీ నియమించామని ఈ మేరకు నియామక పత్రాన్ని అందిస్తున్నామని బీసీ సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండరామ్ తెలిపారు. రాబోయే రోజులలో బీసీ ఐక్య వేదిక ద్వారా మరెన్నో సామాజిక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అన్ని జిల్లాలలో నియామకాలు చేపడుతున్నామని తెలిపారు. కడప జిల్లా అధ్యక్షులు ఆవుల దుర్గాప్రసాద్ నేతృత్వంలో కడపజిల్లా పరిధిలో వివిధ స్థాయి జిల్లా కమిటీలను వేసి, రాష్ట్ర కమిటీకి పంపవలసిందిగా ఆదేశించడమైనది. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బి.సి. సంక్షేమ వేదికను మరింత పటిష్టపరచి, విస్తృతపరచి బి.సి.ల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేయగలరని ఆశిస్తున్నామని తెలిపారు.

లక్ష డప్పులు వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - బద్వేలు : ఫిబ్రవరి 7వ తేదీ హైదరాబాదులో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే లక్ష డప్పులు వేయి గొంతుకల కార్యక్రమాన్ని మాదిగలు అనుబంధ సంఘాలువిజయవంతం చేయాలని బద్వేల్ దళిత ప్రజాసంఘాలు నేతలుకోరారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీవ బి సి వర్గీకరణలో మాదిగలకు న్యాయం జరగాలంటే మాదిగ జాతి ముద్దు బిడ్డ మందకృష్ణ మాదిగ పోరాటంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని బద్వేల్ దళిత ప్రజాసంఘాలు నేతలుకోరారు. మంద కృష్ణ మాదిగ 30 ఏళ్ల పాటు తన జాతికి న్యాయం జరిగే లాగున అనేక పోరాటాలు చేశారని వారు కొని ఆడారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పెద్దులపల్లి శిఖామణి, సీనియర్ దళిత నాయకులు ముల్లపాటి పిచ్చయ్య, బత్తలపురి కేశవయ్య, చద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వైసిపి నాయకులు మృతి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం విపిఆర్ కండ్రిక గ్రామ పంచా యతీ పరిధిలోని

పందేటివారి పల్లి గ్రామ వాస్తవ్యులు వైసిపి నాయకులు గుంటిమడుగు సుధాకర్ రాజు మంగళవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. మరణ వార్త విన్న వైసిపి శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి పార్థీవ దేహంపై పూలమాలవేసి నివాళులు అర్పించారు. పందేటివారిపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వైసిపి నాయకులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, చెవ్వు శ్రీనివాసుల రెడ్డి, ముద్దలూరు సుబ్బరామరాజు, కొండూరు సుదర్శన్ రాజు, రమేష్ వర్మ, గుంటిమడుగు శివశంకర్ రాజు,విక్రంరాజు, కొరముట్ల శ్రీనివాసులు తనయు లు పునీత్ రాయ్,నాయని హరికృష్ణారెడ్డి, మల్లు కృష్ణారెడ్డి, దామర్ల శిద్దయ్య, సింగమాల రాజగోపాల్,డివి రమణ,దామర్ల గణేష్, తుమ్మల సురేష్, మత్తయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ధ్వజారెడ్డి అధ్వర్యంలో గుంటిమడుగు సుధాకర్ రాజు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలి

ఉపకులపతి డాక్టర్ కె గోపాల్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : క్రీడా పోటీలలో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని ఉపకులపతి డాక్టర్ కె గోపాల్ పిలుపునిచ్చారు. అనంతరాజపేట ఉద్యాన కళాశాల ప్రాంగణంలో మంగళవారం డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాల యం అంతర్ కళాశాలల 11 వ క్రీడా సాంస్కృతిక, సాహిత్య పోటీలను ఉపకులపతి డాక్టర్ కె గోపాల్, విశిష్ట అతిథి రాజంపేట ఎఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే జ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడు తూ క్రీడలు రాజకీయ రంగు లేనివన్నారు. క్రీడలలో అంతర్జాతీయ స్థాయికి ఎదిగాల న్నారు.ఉద్యాన విద్యార్థులు చదువు,పరిశోధనలకే పరిమితం కాకుండా క్రీడలలో పాల్గొన్నారు. గెలుపొం దిన క్రీడాకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలలో రిజర్వేషన్లు సౌకర్యం కల్పించారన్నారు. ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆర్కేవివై పథకం కింద పరిశోధన ప్రాజెక్టు నిధులు వస్తాయన్నారు. రాజంపేట ఎఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే మాట్లాడు తూ క్రీడల వలన మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. మత్తు పదార్థాలకు, ర్యాగింగ్ కు, అసాంఘిక కార్య కలాపాలకు దూరంగా ఉండాలన్నారు.వాటికి అలవాటు పడితే భవిష్య త్తు దెబ్బ తింటుందన్నారు. అంతర్ ఉద్యాన కళాశాల క్రీడాకారుల ర్యాలీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో డిఎస్ఎ డాక్టర్ ఎస్ సూర్యకుమారి, అనంతరాజుపేట ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిటి శ్రీనివాస్,సిఐజ ప్రసన్న కుమార్ (వెంకటరామన్న గూడెం), పులివెందుల ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్లు డాక్టర్ దొరార్జీరావు,ఆర్ నాగరాజు,ఒఎస్ఎ డాక్టర్ సయ్యద్ సదరున్నీసా తదితరులు ప్రసంగించారు.9 ఉద్యాన కళాశాలల నుంచి 450 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అందరికి వసతి సౌకర్యాలు కల్పించారు. ఫిజికల్ డైరెక్టర్ యర్రతోట రవిశంకర్, ఫ్యాకల్టీ మల్లిఖార్జున రెడ్డి, అధ్యాపక బృందం, పాల్గొన్నారు.

మగ్దూం జీవిత నేటి తరానికి ఆదర్శం..

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉద్యమ కెరటం.. పోరాట యోధుడు ,నిస్సహాయుల ఆశా జ్యోతి, మగ్దూం జీవిత నేటి తరానికి ఆదర్శం.. ఎస్టియూ సంఘ రూప కర్త, వ్యవస్థాపకు లు.. కమ్యూనిస్ట్, ఉపాధ్యాయుల చైతన్య కిరణం...కామ్రేడ్ మగ్దూం మొహియుద్దీన్.. అని ఎస్టియూ జిల్లా అధ్యక్షులు యస్.యం.డి.ఇలియాస్ బాషా కొనియాడారు.. వీణా విజయరామరాజు ఎస్టి యూ భవన్ ,కడప నందు ఎస్టియూ జిల్లా శాఖ అధ్వర్యంలో "కామ్రేడ్ మగ్దూం మొహియుద్దీన్" 117 వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పిం చారు. అనంతరం జిల్లా ఎస్టియూ అధ్యక్షులు ఇలియాస్ బాషా మాట్లాడుతూ "మగ్దూం మొహియుద్దీన్ 4 ఫిబ్రవరి 1908 న జన్మించారని,తను స్వాతంత్ర్య సమరయోధు డిగా, మహాకవిగా, కార్మిక నాయకుడిగా,నటలులుగా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత లలో ఒకరిగా , శాసనసభ,మండి సభ్యులు గాను, ఎన్నో కార్మిక, కర్షక , ఉద్యోగ సంఘాల ఏర్పా టు కు ఆద్యుడై వారి హక్కుల సాధన కోసం పోరాడిన పోరాట యోధుడని, అలా స్థాపించిన ఉపాధ్యాయ సంఘమే నేటి ఎస్టియూ సంఘమని కొనియాడారు. ఈ కార్యక్ర మం లో సురేష్ బాబు, బాలగంగి రెడ్డి, సంగ మేశ్వర్ రెడ్డి, రామ్మోహన్, రవిశంకర్ రెడ్డి, అబ్దుల్ వాజీద్, మస్తాన్ బాబు జి.టి దామోదర, షేక్ సాదిక్ సంజీవ రాయుడు, రాజేంద్ర, రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సీమ చరిత్ర, సంస్కృతి, సాహిత్యాల వైభవాన్ని చాటేలా..

జిల్లా రచయితల సంఘం మహాసభలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వేయ్యేళ్ళ తెలుగు సాహిత్యంలో రాయలసీమ నుంచి వచ్చిన భాషా సాహిత్యాలను సుస్పష్టం చేస్తూ ఒక కోణంలో సీమ అస్తిత్వాన్ని చాటుతూ, మరో కోణంలో రాయలసీమ భాగస్వామ్యాన్ని విడమరచి విశ్లేషింపజేసే సభలుగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం మహాసభలు ఫిబ్రవరి 8, 9 తేదీలలో నిర్వహించనున్నట్లు అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. రాయలసీమ భాష పరంగా తొలి తెలుగు శాసనాన్ని (కడపజిల్లా కలమల్ల శాసనం) అందించి భాష పరంగా తొలిమెట్టు అధిరోహించింది. ఆదికవి నన్నయ కన్నా నన్నెచోడుడు ముందువాడనే వాదన ఉంది. ఈ నన్నెచోడుడు కడపజిల్లా వాసి అని విమర్శకుల అభిప్రాయం. ఈ కోణంలో చూసినప్పుడు తొలి తెలుగు శాసనంతో పాటు ఆదికవిని కూడా రాయలసీమ అందించింది. ఎంతోమంది కవులు రచయితలు గొప్పతనాన్ని చాటుతూ మహాసభలు నిర్వహిస్తున్నారు. 8వ తేదీ ఉదయం 9 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలతో సభలు ప్రారంభమవుతాయి. ఉదయం 10 గంటలకు శ్రీకృష్ణదేవరాయల సభావేదికపై జరిగే ప్రారంభ సమావేశంలో సభాధ్యక్షులుగా హైదరాబాదు పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు, ముఖ్య అతిథిగా అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, స్వాగతోపన్యాస కులుగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి, విశిష్ట అతిథిగా శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు ఆచార్య శలాక రఘునాథ శర్మ, ఆత్మీయ అతిథులుగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం గౌర వాధ్యక్షులు షేక్‌హుస్సేన్ సత్యాగ్ని, ప్రసిద్ధ చలనచిత్ర నటులు శివకృష్ణ, గౌరవ అతిథులుగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు డా. గానుగపెంట హనుమంతరావు, వైయస్సార్ జిల్లా రచయితల సంఘం గౌరవ సలహాదారులు అలపర్తి పిచ్చయ్య చౌదరి, నివేదిక సమర్పకులుగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం, ప్రధాన సందేశకులుగా కేంద్ర సాహిత్య అకాడెమీ అవా ర్డు గ్రహీత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి పాల్గొం టారు. రెండు రోజులు నిర్వహించే ఈ కార్యక్రమాల్లో రాయలసీమ చరిత్ర, సంస్కృతి, సాహిత్యం తదితర అంశాలపైన 32 మంది పరిశోధకులు పత్ర సమర్పణలు చేయగా, 150 మంది పైగా కవులు, విద్యార్థులతో కవిసమ్మేళనం నిర్వహిస్తున్నామని, 'భారత భారతి' పుత్తా పుల్లారెడ్డి వ్యాఖ్యానించిన జెమిని భారతం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్నామని అన్నారు.

క్యాన్సర్ కేర్ సెంటర్‌లో క్యాన్సర్‌పై అవగాహన

విశాలాంధ్ర-కడప : కడప నగర శివారులోని రిమ్స్ ఆవరణంలో క్యాన్సర్ కేర్ సెంటర్ నందు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ .సురేఖ,జిజిహెచ్ సిఎస్ ఆర్ ఎం ఓ డాక్టర్ వై.శ్రీనివాసులు పాల్గొన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా, కడపలోని క్యాన్సర్ కేర్ సెంటర్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం క్యాన్సర్ కేర్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి ఆధ్వర్యంలో జరిగింది. వారందరు మాట్లాడుతూ క్యాన్సర్ పై అవగాహన, వ్యాధి నివారణ మరియు చికిత్స ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జిఎంసి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ భాస్కర్ , డిప్యూటీ ఆర్ ఎం ఓ డాక్టర్ రాజేశ్వరి, అంకాలజీ ఫ్యాకల్టీ, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డెయ్య కుటుంబాన్ని పరామర్శించిన సుదర్శన్‌రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : రెండు రోజుల క్రితం మాజీ ఎంపీపీ రెడ్డయ్య ఇంటిపై జరిగిన దాడి నేపథ్యంలో మంగళవారం లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి జాండ్రపల్లెకు వెళ్లి జడ్పిటిసి రమాదేవి కుటుంబాన్ని పరామర్శించి, దాడి జరిగిన విషయంపై ఆరా తీశారు. వైయస్సార్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, వైఎస్సార్‌పీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.రమేష్ కుమార్ రెడ్డి దాడి జరిగిన విషయం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివశంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీదేవి, అంబాబత్తిన రమేష్, మైనార్టీ నాయకులు చాన్‌బాషా, ఉన్నారు.

... సందర్శించి మంత్రి సవిత

(మొదటి పేజీ తరువాయి) పెట్టిందని అక్కడ ఉన్న విద్యార్థులను అడుగుతే మాకు తెలియదని సమాధానం చెప్పారు. మంత్రి సవిత గురుకుల పాఠశాల హాస్టల్ ను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందజేస్తున్నారా లేదా అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లోని గదులను పరిశు భ్రంగా ఉన్నాయా లేదా అని కూడా పరిశీలించారు. మంత్రి సవిత వెంట ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి కూడా పాల్గొన్నారు. నియోజవర్గంలోని హాస్టల్లో వసతులను హాస్టల్లో పరిస్థితులను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు ఎమ్మెల్సీ.

షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ -2025లో
యూసఫ్ బాషాకి గోల్డ్ మెడల్

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లె కు చెందిన షూటింగ్ బాల్ క్రీడాకారుడు మొహమ్మద్ యూసఫ్ భాష రెండవ ఆసియన్ షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ ఫైనల్ మ్యాచ్ లో పాకిస్తాన్ పై విజయం సాధించి భారత్ తరపున గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ 2వ ఆసియన్ చాంపియన్ షిప్‌లో భారత పురుషులు, మహిళల జట్లు గోల్డ్ మెడల్ సాధించాయి. ఇందులో భారత పురుషుల జట్టులో యూసఫ్, మహిళల జట్టు మేనేజరుగా పరశు రాంలు గోల్డ్ మెడల్ సాధించిన టీంలో ఉండటం సంతోషంగా వుందని అన్నమయ్య జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గోల్డెన్ వ్యాలీ రమణారెడ్డి, కార్యదర్శి గౌతమి నరేష్ బాబు, వైస్ ప్రెసిడెంట్ రెడ్డి శ్రీనివాస్,సాగర్,కోశాధికారి సాయిశేఖర్ రెడ్డి, సభ్యులు నాగేంద్ర ప్రసాద్, పవన్, సురేష్, సయ్యద్ బాషా, మురళీ, భారతిలు అభినందించారు.

ఆర్.ఎస్.ఎస్ ను నిషేధించాలి
ఎన్ఎస్‌యూఐ జాతీయ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం

విశాలాంధ్ర-పీలేరు: ఆర్ఎస్ఎస్‌ను నిషేధించాలి అని ఎన్ఎస్‌యూఐ జాతీయ పిలుపు మేరకు నేడు పీలేరు అంబేద్కర్ కూడలి నందు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ, ఎన్.ఎస్.యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేక ఆర్.ఎస్.ఎస్ ను నిషేధించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి తక్షణం ఆర్.ఎస్.ఎస్ ను అన్ని సాధించాలని కొద్దిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఎన్.ఎస్.యూ.ఐ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపడతాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు సాంబ,సాయి,రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పవర్ ఇన్ యాక్షన్ అనే అంశంపై హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగము వారు "అడ్వాన్సింగ్ సస్టెనబిలిటీ త్రూ డేటా: అజూర్ డేటా ఇంజనీరింగ్ మరియు పవర్ ఇన్ యాక్షన్" అనే అంశంపై హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌ను నిర్వహించినారు. ఈ వర్క్‌షాప్ కు తమీముల్ అన్సారీ, ముంబైలోని 3పిల్లర్ గ్లోబల్‌లో అజూర్ డేటా ఆర్కిటెక్ట్ – డేటా ఇంజనీరింగ్ ప్రాక్టీసెస్ రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లా డుతూ స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో డేటా-ఆధారిత పరిష్కారాల ప్రాముఖ్య తను ఎంతైనా ముఖ్యమని ఆయన అన్నారు. అజూర్ యొక్క డేటా ఇంజనీరింగ్ సామర్థ్యా లను మరియు పవర్ ని ఉపయోగించడంపై విద్యార్థులకు అవగహన కల్పించారు. విద్యా ర్థులు వీటి పై అవగహన పెంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ కుసుమ, కో ఆర్డినేటర్ మంజుల విద్యార్థులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశానికి చట్టబద్ధత లేదు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: గత నెలలో జరిగిన కౌన్సిల్ సమావేశానికి చట్టబద్ధత లేదని మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగ రాజు, వైస్‌చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక చైర్మన్ ఛాంబర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జనవరి 31న జరిగిన కౌన్సిల్ సమావేశంలో పొందుపరిచిన అంశాలపై పలువురు కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారని అందువల్ల సమావేశం వాయిదా వేశారని తెలిపారు. సాధారణ సమావేశం, బడ్జెట్ సమావేశం నిర్వహించాల్సి ఉండగా అజెండాలో పొందుపరిచిన బొల్లవరం ఫ్లాట్ల విక్రయం విశయంలో, దొరసానిపల్లె రోడ్డు, శ్రీరాముల పేట, ఆర్ట్స్ కాలేజీ రోడ్డు, కోనేటి కాల్వ వీధి, కొర్రపాడు రోడ్డు, మదూరు రోడ్డు విస్తరణ అంశం, ప్రొద్దుటూరును కార్పొరేషన్ చేయాలనే అంశాలపై కౌన్సిలర్లు అభ్యంతరం తెలిపారని అన్నారు. రోడ్ల విస్తరణకు నష్ట పరిహారం చెల్లించేందుకు నగదు ఉందా, బొల్లవరం ఫ్లాట్ల విక్రయం విశయంలో గతంలో ఆదాయం ఏమైందని ప్రశ్నించారు. చైర్మన్ వాయిదా వేస్తే ఈ సమావేశం మళ్లీ నిర్వహించే అధికారం నిబంధనల ప్రకారం ఎవరికి లేదని అన్నారు. కావున ఈ ఆ సమేశానికి చట్టబద్ధత లేదని రద్దు చేయాలని కలెక్టర్‌కు, ఉన్నతాధికారులకు లేఖ ద్వారా కోరామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ సీఎస్ ఖాజా మొహిద్దీన్, కౌన్సిలర్లు వరి కూటి ఓబుల్ రెడ్డి, జయంతి, సత్యం, పిట్టా బాలాజి, సుబ్బారెడ్డి, పాతకోట మునివంశీధర్ రెడ్డి, వైసీపీ పట్టణాధ్యక్షులు, కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.

బాలాజీ నగర్‌లో మున్సిపల్ కమీషనర్ పర్యటన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున పట్టణ పర్యటనలో భాగంగా బాలాజీ నగర్-1 నందు పరిశీలించారు. స్థానిక ప్రజలు మురికి నీరు బయటికి వస్తున్నాయని స్థానిక ప్రజలు సమస్యను తెలిపారు. ఈ సందర్భంగా అక్కడ పర్యటించి ఇందు ట్రావెల్స్ వద్ద ఉన్న కాలువ నందు పేరుకుపోయిన సిల్ట్‌ను పారిశుద్ధ్య కార్మికులచే తొలగించారు. సమస్యలు పరిష్కరించేందుకు తగు ప్రణాళికలు రూపొందించాలని సంబంధించిన ఇంజనీరింగ్ విభాగం వారికి మరియు పారిశుద్ధ్య విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఎస్.దస్తగిరి, శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ ఎం.గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు టేబుల్స్ పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక జిన్నా రోడ్డులోని మున్సిపల్ ఉర్దూ హైస్కూల్ నందు ఐడీబీఐ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో సిఎస్ఆర్ గ్రాంట్ కింద 50టేబుళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమీషనర్ పాల్గొన్నారు. విద్యార్థుల అవసరాలను బట్టి వీటిని పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ఇమాం హుస్సేన్, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మీనాక్షి, టౌన్ బ్యాంక్ చైర్మెన్ సుబ్బారెడ్డి, ఐడీబీఐ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సిఎన్ఆర్ కాలేజీలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పీలేరు: లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వరల్డ్ క్యాన్సర్ డే ఫిబ్రవరి 4న సందర్భంగా సిఎన్ఆర్ డిగ్రీ కళాశాల నందు విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ప్రస్తుత సమాజంలో రోజురోజుకీ క్యాన్సర్ ముప్పు పెను ప్రమాదంగా మారినది, దీనికి ముఖ్య కారణం ఆహార అలవాట్లు, చెడు వ్యసనాలు, ప్రస్తుత యువత లైఫ్ స్టైల్ కారణంగా వివిధ రకాల క్యాన్సర్లకు గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఏరియా హాస్పిటల్ సూపరెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మార్కెట్లో దొరికే జంక్ ఫుడ్ కారణంగా కడుపు లోపల అల్సర్‌గా మారి, తీవ్ర రూపంలో క్యాన్సర్ ముప్పుగా మారుతున్నదన్నారు. పీలేరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ మమతా లక్ష్మి మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు. సిఎన్ఆర్ కళాశాల అధినేత సి.విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఇంతటి చక్కని కార్యక్రమం డాక్టర్ల సహకారంతో విద్యార్థులకు కార్యక్రమం నిర్వహించినందుకు లైన్స్ క్లబ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి లావణ్య లయన్స్ క్లబ్ ట్రెజరర్ కె.వి చంగయ్య తలపల పీహెచ్సీ డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ గారు శ్రీ చక్ర హాస్పిటల్ నుండి సందీప్ మరియు కళాశాల అధ్యాపక బృందం భువనేశ్వరి అరుణ జానకిరామ్ పి జనార్ధన్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

క్యాన్సర్ దినం సంధర్భంగా ర్యాలీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: టీబీ రోడ్డులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినం సందర్భంగా పట్టణంలోని లేపాక్షి డిగ్రీ కళాశాల నందు ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, రకాలు వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను డీఎంహెచ్ఓ డాక్టర్ బి.శివప్రసాద్ రెడ్డి అవగాహన కల్పించారు. ఆరోగ్య కరమైన జీవన శైలి మరియు ముందస్తు పరీక్షల ద్వారా క్యాన్సర్‌ని నివారించవచ్చు అన్నారు. వీడియో ద్వారా క్యాన్సర్ లక్షణాల గురించి అవగాహన కల్పించారు. క్యాన్సర్‌పై విజయం స్క్రీనింగ్‌తో సాధ్యం అన్నారు. ఇంటి వద్దకు వచ్చే మా ఆరోగ్య కార్యకర్తలకు సహకరించి సరైన సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రా రెడ్డి, సీఓఎం సుబ్బారెడ్డి మరియు బాలికలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీని కలిసిన సీఎం సురేష్ నాయుడు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కడప జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఈ.జీ అశోక్ కుమార్‌ను తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనతో చర్చించారు.

ఫీజుల దందాపై చర్యలు తీసుకోవాలి:ఏఐఎస్‌యూ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభమవుతున్న సందర్భంలో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల రూపాయలు దోచుకుంటున్న విద్యాసంస్థల యాజమా న్యాలపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జగదీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ వసూళ్లకు కాదేది అనర్హం అన్న చందంగా వ్యవహరిస్తూ ఉన్నాయని ప్రైవేట్, కార్పొరేట్, ఇంటర్ కళాశాలల యాజ మాన్యాలు బోర్డ్ పరీక్షలకు ముందు నిర్వహించే ప్రాక్టికల్స్‌ను క్యాష్ చేసుకునేందుకు విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తూ ఉన్నాయి అన్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న కళాశాల యాజమా న్యాలపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని విద్యాశాఖ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, రాజు, సుబ్బయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గౌతమి మహిళా కళాశాలలో
బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు మండల పరిధిలోని స్థానిక గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో "లయన్స్ క్లబ్" ప్రొద్దుటూరు వారిచే బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన సదస్సును నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.రామ సుబ్బమ్మ తెలిపారు. ఈ సదస్సుకు లయన్స్ క్లబ్ నుండి పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్స్ లయన్ జేపీ చంద్ర ప్రకాష్ రావు, సెక్రటరీ లయన్ అశోక్‌కుమార్, పాస్ట్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ పి.సుబ్రమణ్యం, లయన్ ఎన్.సత్యనారాయణ మరియు లయన్.కె.చంద్రమోహన్ హాజరయ్యారు. అలాగే క్లబ్ తరపున పట్టణంలోని ప్రముఖ విజయరామ హాస్పిటల్ నుండి డాక్టర్ లయన్ రాఘవేంద్ర గుప్త మరియు చెన్నైలోని అపోరా ప్రోటాన్ క్యాన్సర్ సెంటర్ నుండి ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ సీవీ రేవంత్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. డాక్టర్ రేవంత్ కుమార్ కళాశాల విద్యార్థినిలకు బ్రెస్ట్ క్యాన్సర్‌ను ఎలా గుర్తించాలి, ఏ వయసు వారిలో ఈ వ్యాధి ఎక్కువగా వస్తుందో, వ్యాధి రాకుండా తీసుకోవాలసిన జాగ్రత్తలు మరియు వ్యాధి సోకిన తర్వాత చేయించుకోవాల్సిన చికిత్సల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు బాష, రవీంద్రారెడ్డి, కో డైరెక్టర్ శైలూష, డిప్లొమా ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ లక్కిరెడ్డిపల్లి యూనిట్ వారి ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థిని అఖిలకి 13000 రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు షఫీ నాయక్, కేంద్ర కమిటీ సభ్యులు వై.ప్రసాద్ యాదవ్, చైర్మెన్ బాల సుబ్రహ్మణ్యం, కో చైర్మెన్ శివ శంకర్ రెడ్డి, డైరెక్టర్ రాజారెడ్డి, మానవతా సభ్యులతో కలిసి అప్పకొండ య్యగారి పల్లి పంచాయతీ హరిజనవాడ విద్యార్థి జానకొల్ల అఖిల డిప్లమా హార్టికల్చర్ కలికిరిలో చదువుతున్న విద్యార్థినికి ఆమె తల్లి ఫీజు కట్టలేని పరిస్థితిని మనవతా సంస్థ దృష్టికి రాగా వెంటనే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ 3000, సభ్యులు రాజారెడ్డి 2000, బాల సుబ్రహ్మణ్యం 1500, శివ శంకర్ రెడ్డి 1500, ప్రసాద్ యాదవ్ 1000, షఫీ నాయక్ 1000, శివయ్య 1000, ఎర్రయ్య 1000, సిద్దారెడ్డి 1000 మొత్తం 13,000 రూపాయలు విద్యార్థిని అఖిలకి ఇచ్చారు. అలాగే ప్రతీ సంవత్సరం ఫీజు కోసం దాతల సహకారంతో మనవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎక్కడైనా లక్కిరెడ్డిపల్లిలో ఫీజు కట్టలేని పేద విద్యార్థులు ఉన్నట్లు మనవతా సంస్థకు తెలిపితే వారికి తప్పకుండా ఆర్థిక సహాయం అందిస్తామని మనవతా సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనవతా కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్యే పుట్టా



విశాలాంధ్ర - మైదుకూరు : ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు ని అమరావతి సచివాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి, మైదుకూరు నియోజకవర్గం ప్రజా సమస్యలు మీద చర్చించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఈ సందర్భంగా ఇటీవల నారా చంద్ర బాబు నాయుడు మైదుకూరు పర్యటనకు విచ్చేసిన సందర్భంగా, ఇచ్చిన హామీలను త్వరగా నెరవేర్చే విధంగా నిధులు కేటాయించి , సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయవలసినది గా ఎమ్మెల్యే విన్నవించుకున్నారు. అలాగే ఎమ్మెల్యే నియోజక వర్గం నందు చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను నారా చంద్ర బాబు నాయుడు కి వివరించటం జరిగింది.

అనాటమి డిపార్ట్మెంట్‌లో ఎంబాల్మింగ్ మిషన్ ప్రారంభం

విశాలాంధ్ర-కడప : కడపలో ప్రభుత్వ వైద్య కళాశాల అనాటమి డిపార్ట్మెంట్ లో ఎంబాల్మింగ్ మిషన్ను వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సురేఖ మంగళవారం నాడు ప్రారంభించారు. నూతనంగా సాంక్షన్ చేయబడిన ఎంబాల్మింగ్ మిషన్ ను ప్రిన్సిపల్ డాక్టర్ ఏ .సురేఖ ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఈ మిషన్ ను ఉపయోగించి శరీరంలోకి రసాయనాలను పంపిస్తారు. దీని ద్వారా మానవ శరీరాలను భద్రపరిచి ఎంబీబీఎస్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ కు ఉపయోగిస్తారు.ఈ మిషన్ ను సాంక్షన్ చేయించినందుకు గాను ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.సురేఖకు అనాటమీ విభాగాధిపతి డాక్టర్ సి. యామినీ దేవి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి , సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ , అనాటమీ డిపార్ట్మెంట్ సిబ్బంది మరియు ఎంబిబిఎస్ మొదటి సంవత్సర విద్యార్థులు పాల్గొన్నారు.

ముందస్తూ పరీక్షలతో క్యాన్సర్‌ని నివారించవచ్చు

విశాలాంధ్ర - ఖాజీపేట : ముందుస్తు పరీక్షలు ద్వారా క్యాన్సర్‌ని నివారించవచ్చని జిల్లా అడిషనల్ వైద్య ఆరోగ్య శాఖాధి కారి ఎస్. రవిబాబు పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఖాజీపేట పుర విధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఆశ దే సందర్భంగా అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్ ఎస్. రవిబాబు ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి ఆశ టాపిక్ గురించి ఆశ ఇండికేటర్ రివ్యూ చేశారు. అలాగే లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపైన్ గురించి ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఆరోగ్య సిబ్బంది కి ఆరోగ్యకరమైన జీవన శైలి మరియు ముందుస్తూ పరీక్షలు ద్వారా క్యాన్సర్ ని నివారిచ్చని ధూమపానం దరిచేరనియకండి, గుట్కా ఖైనీ, థాంబకు, పాన్ వంటి నమలడం చేయవద్దని మద్యం సేవించరాదని ప్రతి రోజు వ్యాయామం చేయాలని ఆరోగ్యకరమై సంపూర్ణమైన పోషణ ఆహారం తీసుకోలన్నారు. డాక్టర్ అయేషా సుల్తానా మాట్లాడుతూ అనేమియా, రక్త హీనత జనాభాలో 5 సంవత్సరం లోపు పిల్లలు 60% రక్తహీనత ఉన్నారని గర్భవతులు, 50% రక్తహీనతో బాధపడున్నారని ఫుడ్ ఫోర్టిఫికేషన్ మరియు మైక్రోనూట్రింట్స్, బల వర్ధక బియ్యం, కేంద్ర ఆహార ప్రజా పంపిణీ ద్వారా, బియ్యం, జొన్నలు, సజ్జలు, మొక్కజొన్న, రాగి, బియ్యని పిండి గా మర్చి దానికి ఐరన్, జింక్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి. 12 వంటి పోషకాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి. బి. నాగభూషణం, ఆశ నోడల్ ఆఫీసర్, అరుణ కుమారి, సూపర్ వైజర్స్, కృష్ణ కుమారి, శోభన్ బాబు,ఆరోగ్య కార్యకర్తలు, ఆశలు, పాల్గొన్నారు.

ఆస్తులు విషయమై ఇరువర్గాలు ఘర్షణ

ఇద్దరికి గాయాలు- కేసు నమోదు

విశాలాంధ్ర - ఖాజీపేట : ఆస్తులు విషయమై ఇరువర్గాలు ఘర్షణ పడటంతో ఇరువురు గాయాల పాలవగా ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ తెలిపారు. వివరాల ప్రకారం మండల పరిధిలోని అంబేద్కర్ కూడలి వద్ద ఆదివారం సాయంత్రం ఆంజనేయ కొట్టాల గ్రామానికి చెందిన బిజ్జం ప్రభాకర్ రెడ్డి, అతని కుమారుడు అయిన వెంకటసుబ్బారెడ్డి కి ఆస్తులు విషయమై ప్రభాకర్ రెడ్డి కుమారుడైన వెంకటసుబ్బారెడ్డికి, బిజ్జం వెంకటేశ్వర్ రెడ్డి ఆస్తి విషయంలో అడ్డొస్తున్నారనే ఉద్దేశంతో అంబేద్కర్ కూడలి వద్ద బిజ్జం ప్రభాకర్ రెడ్డి, చిలకల శివశంకర్ రెడ్డి, చిలకల నాగేశ్వర్రెడ్డి అనువారు పరస్పరం ఘర్షణ పడటంతో బిజ్జం వెంకటేశ్వర్ రెడ్డికి తల పైన మరియు కుడి చేతికి రక్త గాయాలైనవి, వెంకటేశ్వర్ రెడ్డి, చిలకల శివ శంకర్ రెడ్డి ని ఇటుకరాయితో కొట్టడం వలన అతను కంటి వద్ద రక్తగాయమైనది, వీరి ఇరువురి ఫిర్యాదు మేరకు ఇరువురి పైన ఖాజీపేట పోలీస్ స్టేషన్ నందు మంగళవారం కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

ఈ-శ్రమ్ పోర్టల్ లో కార్మికుల వివరాలను పొందుపరచాలి

విశాలాంధ్ర-రాయచోటి: అసంఘటిత కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ-శ్రమ్ పోర్టల్‌లో కార్మికుల వివరాలను పొందుపరచాలని డిఆర్ఓ మధుసూదన రావు, అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో అసంఘటిత కార్మికుల కోసం కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఈ శ్రమ్ పోర్టల్ పై మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు తదితర అధికారులతో డిఆర్ఓ మధుసూదనరావు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల వివరాల ద్వారా, కార్మికులకు సామాజిక భద్రత కల్పన, ఇతర సంక్షేమ పథకాల అమలు వంటి ముఖ్యమైన ఉద్దేశాలతో ఈ శ్రమ్ పోర్టల్ ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని పేర్కొన్నారు. 16 నుండి 59 సంవత్సరాల వయసు కలిగిన కార్మికులు, ఇన్కమ్ టాక్స్ కట్టని వారు, తదితరుల వివరాలను ఈ పోర్టల్ లో పొందు పరచాలన్నారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తదితర అధికారులు వారి వారి కార్యాలయాల పరిధిలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికుల వివరాలను ఈ శ్రమ్ పోర్టల్ లో పొందుపరచాలని, ఏమైనా సమస్యలు ఎదురైతే జిల్లా కార్మిక శాఖ అధికారితో సమన్వయం చేసుకొని పనిని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ జిల్లా అధికారి రంగరాజు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు మగ్ధూం మొహియుద్దీన్

ఎస్టీయు రాష్ట్రఅదనపు ప్రధానకార్యదర్శి పి. రమణారెడ్డి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : స్వాతంత్ర్య సమర యోధుడుగా, కార్మిక ఉద్యమ నాయకుడిగా, శాసన మండలి సభ్యునిగా మగ్దూం మొహియుద్దీన్ చేసిన సేవలు ఎనలేనివని ఎస్టీయు రాష్ట్రఅదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు. మగ్దూం మొహియుద్దీన్ జయంతి సంధర్భంగా పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కోకన్వీనర్ ఆర్.రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన తదనంతరం రమణారెడ్డి మాట్లాడుతూ, 1947 జూన్ 9న ఎస్టీయూ ఆవిర్భవించడానికి మొహి యుద్దీన్ ప్రధాన కారకుడన్నారు. తన ఇంటిని సంఘ కార్యాలయంగా వాడుకొమ్మని చెప్పిన త్యాగధనుడని తెలిపారు. అంతేకాక ఉపాధ్యాయులపై, విద్యారంగంపై ఆనాటి నిజాం నిరంకుశ విధానాలకు ఎదురు తిరిగి పోరాటాలు సాగించిన యోధుడన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో తనదైన శైలిలో కవిగా, రచయితగా ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని నింపడమే కాక, తన పదునైన తూటాల్లాంటి మాటలతో బ్రిటీష్ పాలకులను హడలెత్తించా డన్నారు. కార్మిక సంఘ నాయకుడిగా, ఏఐటియుసి జాతీయకార్యదర్శిగా కార్మికులోకానికి ఎనలేని సేవచేశాడన్నారు. శాసనమండలి సభ్యునిగా విద్యారంగానికి, పేద ప్రజలకు తనదైన శైలిలో శాసనమండలిలో సమస్యలను ప్రస్తావించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, సమస్యలను పరిష్కరించేవాడన్నారు. అలాంటి వారిని నేటితరం రాజకీయ నాయకులు ఆదర్శంగా తీసుకోవాల న్నారు. ఆనాటి వారి కృషి ఫలితంగానే కార్మికులు, ఉద్యో గులు చాలా వరకు ఫలితాలు పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపియస్ రాష్ట్రకమిటీ కన్వీనర్ యు.సుబ్ర మణ్యం, రాష్ట్రకౌన్సిలర్లు రామక్రిష్టారెడ్డి చంద్రహాసరెడ్డి, సీనియర్ నాయకుడు బాలరాజు, సుబ్బారెడ్డి, కె.శ్రీనివాసు లు, మూల రామక్రిష్టారెడ్డి, జిల్లా కార్యవర్గసభ్యులు రాజగోపాల్ రెడ్డి, జి.శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, మండలశాఖల ప్రధానబాధ్యులు పుల్లయ్య, వెంకటరెడ్డి, పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం...

విశాలాంధ్ర-కడప : కడప మండలంలోని ఉక్కాయిపల్లి నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వరి నేరుగా వెదజల్లే పద్ధతిని రైతు రజనీకాంత్ రెడ్డి వరి పొలంలో చేయడం జరిగినది ఈ వెదజల్లే పద్ధతిలో వడ్లను ఎండగట్టి విత్తనం శుద్ధిచేసి మొలకెత్తిన తర్వాత(24గంటలు) తరువాత నేరుగా దమ్ము చేసిన వరి పొలంలో వెదజల్లడం వలన వరి నారు మడిపించే అవసరం లేదని పంటకు కూడా10-15 రోజులు ముందు గానే కోతకు వస్తుందని కూలీలు ఖర్చు కూడా తగ్గుతుందని రైతులకు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో మెహరాజు, పావని, రైతు రజనీకాంత్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి ముక్కా చర్చలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం గుంటూరు, కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా కడప కుడ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, గుంటూరు కృష్ణా జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు ముక్కా రూపానందరెడ్డి మంగళవారం బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు నరేంద్ర వర్మ తో కలసి సుదీర్ఘంగా చర్చించారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు బాపట్ల ఎన్నికల్లో చేపట్టాల్సిన పలు ముఖ్యమైన అంశాలపై వ్యూహాత్మ కంగా చర్చించారు. బూత్ ఇంఛార్జీలతో సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

పొలాల్లో ఏనుగుల బీభత్సం

విశాలాంధ్ర -సుండుపల్లి: మండల పరిధిలోనిముడుంపాడు గ్రామపంచాయతీ నగిరి సమీపంలో సోమవారం రాత్రి పరిసర ప్రాంతాల్లో ఏనుగులు సంచరించి పంటలకు నష్టం కలిగించాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వరి వేరుసెనగ పంటలతో పాటు పొలాల చుట్టూ పాతిన రాతి కంచెను పీకేశాయని వాపోయారు. విషయం తెలుసుకున్న అటవీ సిబ్బందితో కావలిపల్లి, చీనేవాండ్లపల్లి గ్రామాల్లో పర్యటించి పంట పొలాలను పరి శీలించారు. అటవీ ప్రాంత పరిధిలోని ముడుంపాడు, రాయవరం ప్రాంతాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని ఆయన సూచించారు.

స్కేటింగ్‌లో చిన్నారులకు పతకాలు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పట్టణానికి చెందిన లక్ష్మీస్నేహిత, శౌర్యసింహవర్మలు జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో బంగారు పతకాలు సాధించారు. ఈవిషయాన్ని వీకే స్కేటింగ్ అకాడమీ కోచ్ వినోద్ కుమార్ సోమవారం విలేకరు లకు తెలిపారు. ఈఏడాది జన వరి 31వ తేదీ నుంచి మూడు రోజుల పాటు తమిళనాడు రాష్ట్రం మదురైలో జరిగిన జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో లక్ష్మీస్ని హిత అండర్-4 విభాగంలో 200 మీటర్ల క్వాడ్లే రేస్ పోటీలో, శౌర్యసింహ వర్మ అండర్-6 విభాగంలో 200 మీటర్ల రిలేరేస్ పోటీలో బంగారు పత కాలు సాధించారని తెలి పారు. గతనెలలో తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో లక్ష్మీస్నేహిత 200 మీటర్ల విభాగంలో సిల్వర్ మెడల్, 400 మీటర్ల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిందన్నారు. శౌర్య సింహ వర్మ 200 మీటర్ల విభాగంలో సిల్వర్ మెడల్, 400 మీటర్ల విభాగంలో బ్రాంజిమెడల్ సాధించినట్లు తెలిపారు. అండర్-8 విభాగంలో తేజసాయి 200 మీటర్ల విభాగంలో సిల్వర్ మెడల్, 400 మీటర్ల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. ప్రతిభకనబరిచిన వీరిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు.

వికలాంగుని బెదిరించడం దారుణం

విశాలాంధ్ర-రాయచోటి: నాలుగు దశాబ్దాలుగా చిల్లర అంగడి పెట్టుకుని జీవనం సాగిస్తున్న విక లాంగుడైన వెంకట రమణ చిల్లర అంగడిని కూల్చి వేస్తామంటూ అధికార పార్టీ నాయకులు బెదిరిం చడం దారుణమని బీసీ సంక్షేమ సంఘం చేనేత రాష్ట్ర అధ్య క్షులు ఒర్సు వీరభాస్కర్ అన్నారు. దేరంగుల వెంకటరమణ వైసీపీ సానుభూతి పరుడని భావించి కూల్చి వేస్తామని అధికారులు తెలియ జేయడం దారుణం అన్నారు. రామాపు రం మండలం బండపల్లి పంచాయతీ సురకవాండ్లపల్లికి చెందిన దేరంగుల వెంకటరమణ 40 సంవత్సరాలుగా 1065 సర్వే నంబర్ లో ప్రభుత్వ స్థలంలో చిల్లర అంగడి టీ స్టాల్ ఏర్పాటు చేసుకొని వచ్చే ఆదాయంతో కుటుంబ పోషణ చేసుకుంటున్నారని అయితే ఇటీవల కూటమి ప్రభుత్వంలోని గ్రామస్థాయి చోటామోటా నేతలు ప్రభుత్వ భూమిలో ఖాళీ చేయాలని ఉకుం జారీ చేస్తున్నట్లు వీర భాస్కర్ ఆరోపిం చారు. వెంకటరమణ కుటుంబానికి తాము అండగా ఉంటామని వికలాంగులకు భరోసా ఇచ్చారు.

జియాలజీ విద్యార్థులకు వీసీ ప్రశంస

విశాలాంధ్ర-కడప వైవీయూ : హైదరాబాద్ నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ (ఎన్.జి.పి.ఆర్.ఐ) లో ఇంటర్న్‌షిప్ పూర్తి చేసుకొన్న వైవీయూ జియాలజి శాఖ విద్యార్థులను యోగివేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.కృష్ణారెడ్డి, ప్రధా నాచార్యులు ఆచార్య ఎస్.రఘు నాథరెడ్డి, కులసచివులు ఆచార్య పుత్తా పద్మాలు అభినం దించారు. ఎన్.జి.పి.ఆర్.ఐ లో అప్రెంటిషిప్ కోసం దేశ వ్యాప్తంగా 400 మంది దరఖాస్తు చేయగా ఆ సంస్థ 20 మందిని ఎంపిక చేసిందని అందులో వైవీయూ నుంచి జియాలజి విద్యార్థులు సత్యనాగ వరప్రసాద్, జి. విజయ శివ గణేష్, ఎం.కిరణ్కుమార్లు ఉన్నారు.8 వారాలపాటు శిక్షణ పూర్తి చేసుకొని విశ్వవిద్యాలయాని కి వచ్చిన సందర్భంగా వారిని అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా వీసీ జియాలజి శాఖను ప్రసంశించారు. నైపుణ్యతలకు జియాలజి శాఖ నిలువుటద్దమన్నారు. ఈ కార్యక్రమంలో జియాలజి విభా గాధిపతి ఆచార్య వి. సునీత, ఆచార్య కె. రఘుబాబు, ఆచార్య ఎన్.జయరాజు, సహ ఆచార్యులు డా.ఎస్ శ్రీ నివాసగౌడ్, అకడమిక్ కన్సల్టెంట్, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలల పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను చేపట్టండి: కలెక్టర్

విశాలాంధ్ర - రాజంపేట: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థుల కు అనుగుణంగా పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రి యను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి విద్యా శాఖాధికారులను ఆదేశించారు. మంగళవారం రాజంపేట ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టిన పాఠశాలల పునర్ వ్యవస్థీకరణపై రాజంపేట, నందలూరు మండల ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ కారణంగా ఏ ఒక్క విద్యార్థి నష్టపోకుండా భవిష్యత్తులో కూడా వారికి అనుకూలంగా ఉపయోగపడే విధంగా పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియను చేపట్టాలన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా, అందరికీ ఆమోదయోగ్య మైన పద్ధతిలో ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియను పూర్తి చేయాల న్నారు. విద్యార్థులు పాఠశాల కు వచ్చే రాకపోకలు, సౌకర్యా లను దృష్టిలో పెట్టుకొని ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఉపాధ్యా యులకు కూడా ఎటువంటి నష్టం జరగకూడదని, అందు బాటులో ఉన్న భవనాలు, ఇతర మౌలిక వసతులు వృథా కాకుండా వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొనే విధంగా పునర్ వ్యవస్థీకరణను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం గ్రామాల వారిగా పాఠశాలల వివరాలను, విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య, పునర్ వ్యవస్థీకరణకు చేస్తున్న ప్రక్రియ తదితరాలలో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ నైదియాదేవి, డీఈఓ సుబ్రమణ్యం, డిప్యూటీ డిఈఓ శివప్రకాష్ రెడ్డి, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌ని ముందే గుర్తించండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె. నాగరాజు

విశాలాంధ్ర-కడప : ప్రపంచ క్యాన్సర్ దినము సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే నాగరాజు ఆధ్వర్యంలో కార్యాల యము నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం నందు మన రాష్ట్ర ప్రభుత్వం ఇంటి వద్దనే అందరికీ ఆరోగ్యం అందించాలని దృక్పథంతో ఎన్.సి.డి 3.0 సర్వే ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల వైద్యాధికారు లకు, ఎం.ఎల్. హెచ్.పి. మరియు ఏ.ఎన్.ఎం. లకు క్యాన్సర్ స్క్రీనింగ్ పై ట్రైనింగ్ ఇవ్వడం జరిగినదనీ, దీనిలో భాగముగా 18 సంవత్సరాల పైబడిన స్త్రీ, పురుషులకు ఇంటింటా క్యాన్సర్ సర్వే కార్యక్రమం నిర్వహించి, 18 సంవత్సరముల పైబడిన ప్రతి స్త్రీకి రొమ్ము క్యాన్సర్, 30 సంవత్సరములు పైబడిన స్త్రీలందరికీ గర్భాశయం ముఖద్వారా క్యాన్సర్ పరీక్షలు మరియు 18 సంవత్సరము లు పైబడిన స్త్రీ, పురుషులలో నోటి క్యాన్సర్ పరీక్షలతోపాటు రక్తపోటు, మధుమేహము వంటి వ్యాధులకు ఉచితముగా ఆరోగ్య సిబ్బంది రక్త పరీక్షలు చేస్తున్నారనీ, ఈ పరీక్షలలో అనుమానిత కేసులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు రెఫర్ చేసి తదుపరి తుది నిర్ధారణ కొరకు ప్రత్యేక అంకాలజీ యూనిట్ "222 " ఓపి విభాగానికి పంపడం జరుగుతుందని, ఓ.పి విభాగము ప్రతి మంగళవారం మరియు గురువారం రోజున స్పెషలిస్ట్ డాక్టర్లచే నిర్వహించబడు తుందని, క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉండాలంటే ప్రజల యొక్క జీవనశైలి, ఆహారపు అలవాట్లు మరియు వ్యాయామము పై ప్రజలకు అవగాహన కార్యక్రమములు నిర్వహిస్తున్నారని, ఇంకా క్యాన్సర్ పై ఎక్కువ అవగాహన కార్యక్రమ ములు నిర్వహించవలెనని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి చెప్పారు. అనంతరం క్యాన్సర్‌పై పలు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నందు డాక్టర్ ఉమామహేశ్వర కుమార్ డి ఐఓ, డాక్టర్ శశిభూషణ్ రెడ్డి డిపిఎంఓ, డాక్టర్ రమేష్ ఆర్బీ ఎస్కె, డాక్టర్ రవి బాబు డి యల్ ఏ సి టి ఓ, డాక్టర్ వెంకట చంద్రారెడ్డి డీఐస్ ఓ, భారతి డెమో, ప్రోగ్రాం ఆఫీసర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల వైద్యాధి కారులు, సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెంచే ప్రణాళిక

- రాష్ట్రంలో 6 క్లస్టర్లలో 10 రంగాలపై నైపుణ్యాలు
- టెక్‌వేవ్ 2025 ప్రదర్శనను ప్రారంభించిన ఎమ్మెల్యే చైతన్య

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలో పాలిటెక్నిక్ చదివిన విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమయ్యే మానవ వనరుల కొరతను తీర్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కమలాపురం శాసనసభ్యులు పుత్తా చైతన్యరెడ్డి స్పష్టం చేశారు. కమలాపురం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం టెక్‌వేవ్ 2025 ప్రదర్శనను ఎమ్మెల్యే ప్రారంభించారు. చైతన్య మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరు క్లస్టర్లు, పది సెక్టార్లుగా విభజించి ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక కోర్సులను ప్రవేశ పెడుతోందని వివరించారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా 32 కొత్త కోర్సులను సాంకేతిక విద్యాశాఖ రూపొందించిందని గుర్తుచేశారు. ఉమ్మడి జిల్లాలను క్లస్టర్లుగా విభజించి ఒక్కో ప్రాంతంలో ఒక్కో రంగాన్ని అభివృద్ధి చేస్తోందని ఎమ్మెల్యే వివరించారు. అంతకు ముందు చైతన్యకు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. కళాశాల ప్రాంగణంలోని చదువుల తల్లి శ్రీసరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కరించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ సత్యనారా యణరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు, ఎలక్ట్రానిక్ గేమ్, ఫుడ్ స్టాల్‌లను ఆయన పరిశీలించారు. ప్రదర్శనలో జిల్లాలోని పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులకు రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన నేపథ్యంలో వారిని అభినందించిన ఎమ్మెల్యే రూ. 10వేలు నగదు బహుమతిని అందించారు. భవిష్యత్‌లో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించేందుకు గట్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బందితో పాటు పలువురు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తిరుమల తొలిగడప దేవుని కడప పవిత్ర రథసప్తమి పర్వదినం సంద ర్భంగా గురువారం దేవుని కడపలో జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్ప గారి మాధవి , టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి . స్వామివారిని ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా దర్శించుకుని, మధ్యాహ్నం జరిగిన అన్నప్రసాద వితర ణ కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది. రథసప్తమి సందర్భంగా నిర్వ హించిన ప్రత్యేక పూజలు వేల సంఖ్య లో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నా రు. కార్యక్రమంలో పాలంపల్లి సుబ్బా రెడ్డి, బాలిశెట్టి రవి, ద్వారకానాథరెడ్డి, యువరాజ్, కృష్ణా రెడ్డి, ఎద్దుల శంకర్, రాజా , నాయ కులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

భద్రతా నియమాలు తప్పక పాటించాలి

విశాలాంధ్ర-నందలూరు: రహదారి భద్రతా నియమాలు తప్పక పాటించా లని రాజంపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా మండలం లోని నందలూరు షాదీ ఖానాలో మంగళవారం రహదారి భద్రత ప్రచా రంపై సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మన్నూరు సీఐ బీ.వీ రమణ మాట్లాడుతూ అతివేగం ప్రమాదకరమని అన్నారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించరాదని అన్నారు. రహదారి భద్రత చట్టాలను అతిక్రమించిన ఎడల మోటార్ వాహన చట్టం సెక్షన్ 86 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ శంకర్ నాయక్, వాహనదా రులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

పక్కా గృహాల లబ్ధిదారులు అర్హత పత్రాలు సమర్పించాలి

విశాలాంధ్ర-గాలివీడు : పక్కా గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులు అర్హత పత్రాలను సమర్పించాలని హౌసింగ్ ఏఈ రమేష్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లబ్ధిదారులు తప్పనిసరిగా ఆధార్,రేషన్ కార్డు,కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో పాటు పొజిషన్ సర్టిఫికెట్ ను సచివాలయంలో ఇంజినీ రింగ్ అసిస్టెంట్ దగ్గర ఆన్లైన్లో నమోదు చేయించుకోవాలన్నారు. అనంతరం పక్కా గృహం మంజూరు ధ్రువీకరణ కొరకు ఓటీపీ నమోదు తప్పనిసరిగా చేయించాలన్నారు.